30 గుర్తులు... రెండు ఈవీఎంలు

- 31వ నంబర్ 'నోటా'కు కేటాయింపు
- తొలి ఈవీఎంలోనే ప్రధాన అభ్యర్థులు

సుజాతనగర్: అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి మునుపెన్నడూ లేని విధంగా 30 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో అత్యధిక అభ్యర్థులు ఇక్కడే బరిలో నిలవడం విశేషం. 12 మంది అభ్యర్థులు వివిధ పార్టీల నుంచి పోటీ చేస్తుండగా... మిగిలిన వారంతా స్వతంత్రులే. గత ఎన్నికల్లో తొమ్మిది మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేయగా.. ఈసారి 19 మంది పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో రెండు ఈవీఎం యంత్రాలను వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అభ్యర్థుల సంఖ్య 16 (నోటాతో కలిపి) దాటితే రెండు ఈవీఎంలను ఏర్పాటు చేస్తారు. 31వ నంబర్‌ను 'నోటా'కు కేటాయించారు.



మొదటి ఈవీఎంలో ప్రధాన అభ్యర్థులు...

నంబర్	అభ్యర్థి	పార్టీ
1	యెర్రా కామేష్	బీఎస్పీ
2	వనమా వెంకటేశ్వరరావు	బీఆర్‌ఎస్
3	కూనంనేని సాంబశివరావు	సీపీఐ
4	జలగం వెంకట్రావు	ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
5	జీవన్ కొప్పుల	ధర్మ సమాజ్
6	తల్లాడ వెంకటేశ్వర్లు	అలయన్స్ డెమోక్రటిక్ రీ ఫామ్స్
7	పొట్రు ప్రవీన్ కుమార్	యువతరం
8	ముక్కు వెంకట నర్సిరెడ్డి	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
9	కవుడగాని శ్రీనివాసరావు	భారత చైతన్య
10	సనపా కోటేశ్వరరావు	గోండ్వానా దండకారణ్య
11	లక్కినేని సురేందర్‌రావు	జనసేన

కొత్తగూడెం నియోజకవర్గం ఓటర్లు

పురుషులు	1,18,385
మహిళలు	1,25,434
ఇతరులు	27
మొత్తం	2,43,846



12వ నంబర్ నుంచి 30 వరకు స్వతంత్రులు, 31 నోటా...

నంబర్	అభ్యర్థి	గుర్తు
12	ఏ.రామలింగేశ్వరరావు	గ్యాస్ సిలిండర్
13	షేక్ అజాం	క్రేన్
14	ఇమంది ఉదయ్ కుమార్	రోబో
15	కె.నాగేశ్వరరావు	సీసీ టీవీ కెమెరా
16	కొయ్యల సరిత	కడాయి
17	జి. సత్యనారాయణ	ఫుట్‌బాల్
18	ఉండేటి చెన్నయ్య	బ్యాట్
19	తాండ్ర వెంకటేశ్వర్లు	టీవీ రిమోట్
20	తుమ్మలపల్లి రాంబాబు	కంప్యూటర్
21	దొడ్డపనేని శేషగిరిరావు	వజ్రం
22	శ్రావణబోయిన నర్సయ్య	డోలి
23	బర్ల వెంకట్రావు	నాగలి
24	కొమరం బుచ్చయ్య	కోటు
25	మాలోత్ శ్రీనివాస్	గ్యాస్ స్టౌ
26	సూరెడ్డి రమణారెడ్డి	ఉంగరం
27	బానోత్ రమేష్	రోడ్ రోలర్
28	కల్తీ లెనిన్	కుట్టు మిషన్
29	గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి	ఈల
30	ఎం. శ్రీనివాసరెడ్డి	టెన్నిస్ బ్యాట్, బంతి
31	నోటా	

అవగాహన కల్పిస్తాం..



పోలింగ్ సందర్భంగా ఓటర్లు ఎలాంటి తికమక పడాల్సిన అవసరం లేదు. 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో రెండు ఈవీఎంలు ఉంటాయి. కేంద్రాల్లో ఉండే ఎన్నికల అధికారుల వద్ద డమ్మీ ఈవీఎం కూడా అందుబాటులో ఉంటుంది. అవసరమైన వారికి డమ్మీ ఈవీఎం ద్వారా ఎలా ఓటు వేయాలో అవగాహన కల్పిస్తారు. – ఆర్.శిరీష, రిటర్నింగ్ అధికారి

క్లుప్తంగా

సేవా కార్యక్రమాలు కొనసాగించండి..

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెంలో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, నేషనల్ హెల్త్ మిషన్ అడిషనల్ కమిషనర్ జీఎస్‌ఆర్ ట్రస్ట్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును ట్రస్టు కోఆర్డినేటర్ మోదుగు జోగారావు, స్థానికులు కోరారు. శుక్రవారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికల అనంతరం ట్రస్ట్ సేవా కార్యక్రమాలు, ఉచిత మెగా జాబ్‌మేళా, నిరుపేదలకు విద్యా అవసరాలు, ఏజెన్సీ ప్రాంతంలోని యువతకు రాజకీయ నైపుణ్యంలో శిక్షణ అందించాలని కోరారు. చంద్రగిరి అంజి, శ్రీనివాస్, నరేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌లు తప్పక తీసుకోవాలి



వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

పాల్వంచ: ఓటర్లు తమ ఓటర్ స్లిప్‌లను తప్పక తీసుకోవాలని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ కమల్ కిశోర్ అన్నారు. శుక్రవారం మండలంలోని దంతెలబోర, నాగారం, పాత పాల్వంచ తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ స్లిప్‌ల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓటర్ స్లిప్‌ల ఆధారంగా ఓటు వివరాలు తెలుసుకుని సులువుగా ఓటింగ్‌లో పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఆర్‌ఐలు రవి, హచ్యా, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ముమ్మరంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాల్వంచ: పొత్తుల్లో భాగంగా సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంలో పోటీలో ఉన్నారని, పార్టీ నిర్ణయాన్ని గౌరవించి కూనంనేనిని గెలిపించాలని, కూనంనేనిని గెలుపు తన గెలుపుగా భావించాలని పీసీసీ ప్రచార కమిటీ కోచైర్మెన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పాత పాల్వంచలోని ఆయన గృహంలో ముఖ్య కార్యకర్తలు, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో నాగ సీతారాములు, డాక్టర్ శంకర్ నాయక్, జాలో జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మణుగూరులో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జలగం వర్గంలో చేరిన గోపాలరావు...

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడు వూకంటి గోపాలరావు జలగం వెంకట్రావ్ వర్గంలో చేరారు. శుక్రవారం మండలంలోని శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో జలగం సమక్షంలో పూజలు నిర్వహించారు. అనంతరం జలగం వెంటే ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కోడి వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, ఆరుద్ర సత్యనారాయణ, ఇజ్జగాని రవి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

సీపీఐకి టీడీపీ మద్దతు..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం నియోజకవర్గం నుంచి సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూనంనేని సాంబశివరావుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు నిస్తుందని ఆ పార్టీ నాయకుడు కనగాల అనంతరాములు తెలిపారు. గురువారం కొత్తగూడెంలోని సూర్యా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఇల్లెందు: దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రపంచ దేశాలకు రోల్ మోడల్‌గా మారిందని, రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని, ఇల్లెందులో బీజేపీ విజయం సాధించి తీరుతుందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి.రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం ఇల్లెందులోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరిన బానోతు విజయలక్ష్మి, కిషన్, పూజారి బాబులను అభినందించారు. బలగానీ గోపీకృష్ణ, నాళ్ల సోమసుందర్, మురళీ కృష్ణ, హతీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో మదన్‌లాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పడమటనర్సాపురంలో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శనీయంగా నిలిచాయన్నారు. వైరా నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తానని, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యల్లంకి సత్యనారాయణ, చెరుకుమళ్ల రుక్కయ్య, పోలుదాస్ గోపాలకృష్ణమూర్తి, ఆళ్ల శ్రీనివాసరావు, లావుడ్యా సోనీ, భూక్యా కళావతి పాల్గొన్నారు.

టేకులపల్లి: ఇల్లెందు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ల కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యులు దుబాకుల ప్రసాద్, భూక్య హర్ష్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం తుమ్మల చెలకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. కూడు, గూడు, పోడు భూముల కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఎన్డీ పార్టీకి ఉందని కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కల్తి వెంకటేశ్వర్లు, సువర్ణపాక నాగయ్య, చింతా లాలమ్మ, ఈసం స్వామి, భూక్యా కీర్యా, నర్సింగు, రాము, చింత శ్రీరాములు, జగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షలు రుణమాఫీ చేస్తాం: కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య





గార్ల: సేరిపురంలో ప్రచారం చేస్తున్న కోరం కనకయ్య, ఇల్లెందు: ప్రచారం చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, మున్సిపల్ చైర్మన్ డీవీ తదితరులు

గార్ల: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ఇల్లెందు అభ్యర్థి కోరం కనకయ్య తెలిపారు. గార్ల మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన రోడ్‌షో ద్వారా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలుచేస్తామని చెప్పారు. అనంతరం పలు పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా కనకయ్య వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మితో పాటు విజయసారథి, దనియాకుల రామారావు, శ్రీనివాసరావు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

చరమగీతం పాడాలి...

ఇల్లెందు/ఇల్లెందు రూరల్/టేకులపల్లి: రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ పిలుపునిచ్చారు. ఇల్లెందులో కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య తరఫున ప్రచారం చేసిన ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలం రాష్ట్రంలో అవినీతి పెరగగా, దోపిడీ సాధారణమైపోయిందని తెలిపారు. ఈమేరకు అన్నివర్గాల ప్రజలు ఈసారి బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పడంతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలను అమలుచేస్తామని తెలిపారు. అలాగే, పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియేల్ ప్రచారం చేయగా బీఆర్‌ఎస్ నుంచి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. నాయకులు మువ్వా విజయ్‌బాబు, ఎస్.కే.జానీ, గోచికొండ సత్యనారాయణ, శ్రీనివాసగౌడ్, ఇబ్రహీం, శ్రీదేవి, స్వరూప, మొగిలి లక్ష్మి, అక్కిరాజు గణేష్, జీవీ భద్రం, హరిబాబు, మడుగు సాంబమూర్తి, నవీన్, వారా రవి పాల్గొన్నారు. కాగా, ఇల్లెందు మండలం ఇందిరానగర్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయగా సర్పంచ్ పాయం లలితతో పాటు ఎల్లయ్య, మండల రాముమహేష్, రమిత, నరేష్, బండి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, టేకులపల్లి మండలం బోడులో కాంగ్రెస్ కార్యాలయాన్ని మండల అధ్యక్షుడు భూక్యా దేవానాయక్ ప్రారంభించారు.

అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు పూనెం సురేందర్, ఇస్లావత్ రెడ్యానాయక్, భూక్యా వెంకటేశ్, కాలె ప్రసాదరావు, బాణోతు రవి, సుదీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు నాకే ఉంది: వనమా





పీవీకే - 5 షాఫ్ట్ గని వద్ద ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వరరావు, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వనమా

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా ప్రజలను ఓటు అడిగే హక్కు తనకే ఉందని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే – 5 షాఫ్ట్, జీకేఓసీ, ఏరియా వర్క్‌షాపులలో ఏరి యా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లలో వనమా వెంకటేశ్వరరావు కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. వనమా మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల మీద ఉన్న ప్రేమ, గౌరవంతో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన సింగరేణి కార్మికులకు అనేక హక్కులు, సౌకర్యాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వీకే ఓసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇప్పించటం జరిగిందన్నారు. కనుక ఈ ఏరియాలో కార్మికులను ఓటు అడిగే హక్కు నాకే ఉందన్నారు. కంచర్ల చంద్రశేఖర్‌రావు, జేవీఎస్ చౌదరి, శాంతి, కూసన వీరభద్రయ్య పాల్గొన్నారు.

పాల్వంచ: నిరుపేదల కన్నీళ్లు తుడిచి, బాధలు తీర్చే అనేక పథకాలు కేసీఆర్ ప్రవేశపెట్టారని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ అధికారంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం చంద్రాలగూడెం, తుమ్మలగూడెం, రేగులగూడెం, మామిడిగూడెం, కొత్తగుంపు, బంజర, మల్లారం, నరసింహాసాగర్, లక్ష్మీదేవిపల్లి, కొత్తూరు, ఉల్వనూరు, మందిరకలపాడు, మొండికట్ట, కారేగట్టు, సారేకల్లు, రెడ్డిగూడెం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎడవల్లి కృష్ణ, బరపటి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి..

బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమాను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కిలారు నాగేశ్వరరావు అన్నారు. కేఎస్‌పీ రోడ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బీఆర్‌ఎస్‌లో సర్పంచ్‌లు చేరిక..

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని ముగ్గురు కాంగ్రెస్ సర్పంచ్‌లు వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సుజాతనగర్: మండలంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వనమా, బీఆర్‌ఎస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నియోజకవర్గ బంధువు వనమా...

కొత్తగూడెంఅర్బన్: నియోజకవర్గంలో వనమా అందరి బంధువు అని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని శుక్రవారం రామవరంలో మోరె రూపతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

నేటి నుంచి మాలధారులకు ఉచిత భోజనం

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం రైటర్‌బస్తీలోని శ్రీధర్మ శాస్తా ఆలయంలో శనివారం నుంచి అయ్యప్ప దీక్షాపరులకు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు ఆలయ కార్యదర్శి శ్రీకృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఏ.నాగరాజు, వీరవర్ధన్ రావులచే ప్రారంభించనున్నట్లు అయ్యప్పలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

జూలూరుపాడు: పాపకొల్లు, జూలూరుపాడు, పడమటనర్సాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జూలూరుపాడు ఏఈ సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్‌ను నిలిపి వేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించండి..

ఇల్లెందు: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేలా అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల అధికారి జే.కాశయ్య, నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ హరికిషోర్ కోరారు. శుక్రవారం ఇల్లెందు తహసీల్‌లో అసెంబ్లీ బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని పలు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ర్యాంపులు, విద్యుత్, మంచినీరు, ఫర్నిచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించి పోలింగ్ బూత్‌ల వారీగా ఓట్లు, పురుషులు, స్త్రీలు, గత ఎన్నికల్లో ఎంత శాతం నమోదు అయిందనే వివరాలను సేకరించారు. వారి వెంట తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, సెక్టార్ అధికారి చిరంజీవి, ప్రొటోకాల్ ఇన్‌చార్జ్ అంకుషావళీ, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు ఉన్నారు.

అభ్యర్థులతో సమావేశం... అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో అబ్జర్వర్ సంజీబ్ కుమార్ పాల్ శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శుక్రవారం తహసీల్‌లో అభ్యర్థులు, ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రతి అభ్యర్థి బ్యాంక్‌లో ప్రత్యేక అకౌంట్ తెరిచి ఆ అకౌంట్ ద్వారానే లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. ప్రతీ పైసా ఖర్చుకు ఓచర్ ద్వారా లెక్క చూపాలని, రూ.పది వేలు దాటితే చెక్ ద్వారా గానీ ఆన్‌లైన్ ద్వారా గానీ బదిలీ చేయాలన్నారు. ఏ అభ్యర్థి అయినా రూ.40 లక్షల వరకు ఖర్చు చేయవచ్చన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి: ఎమ్మెల్యే హరిప్రియ



గార్ల: మాట్లాడుతున్న హరిప్రియ, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



టేకులపల్లి: మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్

గార్ల: నియోజకవర్గ వ్యాప్తంగా గడిచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ బానోత్ హరిప్రియ కోరారు. గార్ల మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆమె జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందుతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ గార్ల మండలంలో ప్రధాన సమస్య అయిన పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.15 కోట్లు నిధులు మంజూరు చేయించానన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి చేశానని, ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఖమ్మంకు చెందిన లక్కినేని సుధీర్‌బాబు ఆధ్వర్యాన గార్ల మండలానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి హరిప్రియ సమక్షాన బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, లింగాల ఉమేష్, ఎంపీపీ శివాజీచౌహాన్‌తోపాటు శీలంశెట్టి రమేష్, ఖదీర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

గెలుపు సునాయసమే...

ఇల్లెందు: బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ గెలుపు సునాయసమేనని మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, ఆ పార్టీ నాయకుడు మడత వెంకట్‌గౌడ్ అన్నారు. ఇల్లెందులోని పలు వార్డుల్లో ప్రచారం చేసిన వారు మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కాక గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు హరిప్రియ కృషి చేశారని తెలిపారు. కౌన్సిలర్లు సయ్యద్ ఆజమ్, యలమందల వీణ, తోట లలిత శారద, యలమందల వాసు, శ్రీనివాసరెడ్డి, కమల్ కోరీ, ముత్యాల శ్రీనివాస్, గిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి పగటి కలలే..

టేకులపల్లి: అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నా అవేవీ నెరవేరని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ దిండిగల రాజేందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ అన్నారు. టేకులపల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో వారుమాట్లాడుతూ ఇల్లెందులో జరిగే కేటీఆర్ రోడ్డు షోకు భారీగా తరలిరావాలని కోరారు. కాగా, ఇల్లెందు ఎమ్మెల్యేగా హరిప్రియ మరోమారు విజయం సాధించనున్నారని, ఇందుకోసం కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. నాయకులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు, ఆమెడ రేణుక, దళపతి శ్రీనివాస్‌రాజు, చీమల సత్యనారాయణ, మౌలానా, లక్కినేని శ్యాం, తేజావత్ రవి, జబ్బా విజయలక్ష్మి, బాలకృష్ణ, సురేందర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

జూలూరుపాడు: ప్రజలు నాగుల చవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నాగుల పుట్టలకు నీళ్ల(ధని) పోసి, పసుపు, కుంకుమ, పూలతో పుట్టను అలకరించి దీపారాధన చేశారు. నువ్వులు, బెల్లం, కొర్ర పిండి, వడపప్పు, అరటిపండ్లు, పాలు, గుడ్లను పుట్టలోకి పాలతో వదిలి నాగేంద్రస్వామికి నైవేద్యంగా సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఉపవాస దీక్షలు తీసుకున్న మహిళలు, యువతులు రాత్రంతా జాగారం చేశారు. కాకర్ల శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో, పాపకొల్లు శ్రీ ఉమాసోమలింగేశ్వర ఆలయంలో, జూలూరుపాడు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

టేకులపల్లి: మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే భక్తులు పాలు, ప్రసాదాలు తీసుకుని వెళ్లి పుట్టలో పాలు పోసి ప్రసాదాలు సమర్పించారు.

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాలలో నాగులచవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఉదయమే తలస్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పుట్టల వద్దకు చేరుకొని నాగదేవతకు పూజ చేశారు. నైవేద్యంగా సలివిడి, నువ్వుల పిండి, వడపప్పు, సజ్జలు తదితరాలను సమర్పించారు. అనతరం పుట్టలో ఆవుపాలు పోసి గుడ్లు వదిలారు. తమ కుటుంబాలను, గ్రామాలను చల్లంగ చూడాలని, పంటలు సమృద్ధిగా పండాలని, వ్యాపారాలు మంచిగా కొనసాగాలని నాగదేవతను వేడుకున్నారు.



జూలూరుపాడు: కాకర్ల వేణుగోపాలస్వామి ఆలయంలోని పుట్టకు పాలు పోస్తున్న భక్తులు



కొత్తగూడెంటౌన్: బాబు క్యాంప్ ఆలయంలో..



ఇల్లెందురూరల్: చెరువుకట్ట శివాలయంలో నాగదేవతకు పూజ చేస్తున్న భక్తులు



టేకులపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



జూలూరుపాడు: శ్రీనాగేంద్రస్వామి ఆలయంలో బారులు దీరిన భక్తులు